రామగుండం కార్పొరేషన్ కార్యాలయం

# అయోమయంలో 'ఔట్ సోర్సింగ్'

- రామగుండం బల్దియాలో బిల్ కలెక్టర్ల మార్పు
- ఇక నుంచి పర్మినెంట్ సిబ్బందికే వసూళ్ల బాధ్యతలు

కోల్‌సిటీ, మే 28: రామగుండం నగర పాలక సంస్థలో బిల్ కలెక్టర్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్న బిల్ కలెక్టర్ల స్థానంలో బీఆర్ఏలకు బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్‌లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది అయోమయంలో పడ్డారు. ప్రభుత్వ జీవోను అనుసరించి రామగుండం కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు వసూలు చేస్తున్న బిల్ కలెక్టర్లను ఆ స్థానం నుంచి తప్పించి వార్డు ఆఫీసర్లకు వసూళ్ల బాధ్యతలు అప్పగించారు. ఈ నిర్ణయంతో ఆందోళనలో పడ్డ బిల్ కలెక్టర్లు మంగళవారం నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్ వద్దకు వచ్చి మొర పెట్టుకున్నారు. ఈవిషయం తనకు తెలియదనీ, కమిషనర్‌తో చర్చించి చెబుతానని మేయర్ బదులివ్వడం గమనార్హం. కాగా, రామగుండం కార్పొరేషన్‌లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో 20 ఏళ్లుగా దాదాపు 18 మంది బిల్ కలెక్టర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. కార్పొరేషన్‌లోని 50 డివిజన్ల నుంచి నెలనెలా ఇంటి పన్నులు వసూలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ సిబ్బందితో పన్నుల వసూళ్లు చేయించవద్దని, ఆ విధుల నుంచి తప్పించి ఇతర బాధ్యతలు అప్పగించాలని ఉత్తర్వులు జారీ చేసిన క్రమంలో రామగుండం కమిషనర్ వెంటనే చర్యలకు ఉపక్రమించారు. రెండు రోజులుగా కార్పొరేషన్‌లో వార్డు ఆఫీసర్లకు పన్నుల వసూళ్ల బాధ్యతలు అప్పగించడంతో బిల్ కలెక్టర్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. కార్పొరేషన్‌లో ప్రస్తుతం ఇతర విభాగాల్లో సర్దుబాటు చేయడానికి అవకాశాలు లేకపోవడంతో భవిష్యత్‌లో ఈ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి మంగళం పాడుతారా? అనేది బల్దియాలో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా బిల్ కలెక్టర్లను ఆ విధుల నుంచి మార్చిన విషయం నగర పాలక మేయర్‌కు తెలియకపోవడం కొసమెరుపు.

**ఆందోళన వద్దు**

ప్రస్తుతం బల్దియాలో ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న బిల్ కలెక్టర్లు ఎవరూ ఆందోళన చెందవద్దు. వారికి వేరే డ్యూటీలు వేస్తాం. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రశీదు బుక్‌లు ఇవ్వడం వల్ల పలు చోట్ల అవకతవకలు జరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఆ ప్రకారమే రామగుండం కార్పొరేషన్‌లో పర్మినెంట్ సిబ్బందికి ఆ బాధ్యతలు అప్పగించాం. ప్రస్తుతం ఔట్ సోర్సింగ్‌లో బిల్ కలెక్టర్లుగా కొనసాగిన సిబ్బంది పర్మినెంట్ సిబ్బందికి సహాయకులుగా వెళ్తారు. పర్మినెంట్ సిబ్బందికి పూర్తి స్థాయి అవగాహన వచ్చాక ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఇతర డ్యూటీలు వేస్తాం.

**సీహెచ్ శ్రీకాంత్, రామగుండం కమిషనర్**

## ఆవిర్భావ వేడుకలు వైభవంగా నిర్వహించాలి

గోదావరిఖని, మే 28: తెలంగాణ ఆవిర్భావ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు. జీఎం కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్జీ-1 ఏరియాలో నిర్వహించనున్న వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల అధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరగా పూర్తి చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గృహశోభ పోటీలు జూన్ ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. 31న మహిళలకు ఆటల పోటీలు జీఎం కాలనీ గ్రౌండ్‌లో ఉంటాయని వివరించారు. అధికారులు లక్ష్మీనారాయణ, చిలుక శ్రీనివాస్, సైదులు, కిరణ్‌కుమార్, వరప్రసాద్, వెంకటరమణ ఉన్నారు.

# మంథనిలో మాఫియా రాజ్యం

- ఎన్‌జీటీ ఆర్డర్‌ను ఎందుకు అమలు చేయడం లేదు
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, మే 28: ఇసుక, ల్యాండ్, బియ్యం, బెల్లం వంటి అక్రమ దందాల మాఫియా మంథని నియోజకవర్గంలో రాజ్యమేలుతున్నదని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆరోపించారు. మంథనిలోని రాజగృహలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మానేరులో చెక్ డ్యామ్‌లు నిర్మిస్తున్న ప్రాంతంలో పేరుకు పోయిన ఇసుకను తీసి రీసెట్లెప్షన్ చేయాలనే ప్రభుత్వ నిబంధనలు పాటించక పోవడంతో కొంత మంది ఎన్‌జీటీని ఆశ్రయించారన్నారు. మంథని నియోజకవర్గంలోని గోదావరి, మానేరుల్లో ఇసుక క్వారీలను నిలిపి వేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబునల్ ఆర్డర్లు ఇవ్వడంతో పాటు ప్రభుత్వానికి రూ. 25 కోట్ల జరిమానా విధించిందన్నారు. ఎన్‌జీటీ ఆర్డర్లు ఇచ్చినప్పటికీ నియోజకవర్గంలోని గోదావరిలో ఇసుక క్వారీలను ఎందుకు నిలిపి వేయడం లేదని ప్రశ్నించారు. మంథని ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇక్కడి ఇసుకను కొల్లగొడుతున్నారంటూ ఆరోపణలు చేశాడని, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్న ఐదేళ్లు ఇసుక క్వారీల నిర్వాహకులు ఇచ్చే కమీషన్లకు ఆశపడడంతో పాటు రాజకీయంగా వాడుకున్నారని, కానీ ఏ రోజు కూడా వాటిని నిలిపి వేయాలని ఒక్క దరఖాస్తు కూడా ఇవ్వలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్ఎస్ ట్యాక్స్ పేరుతో ఇప్పటికే రూ. 25 కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రూ. 100 కోట్లు ఖర్చు పెట్టిన ఎమ్మెల్యే ఆయన తమ్ముడి కనుసన్నల్లో అన్ని అక్రమ దందాలను ప్రోత్సహిస్తూ డబ్బు సంపాదిస్తున్నారని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇసుక అక్రమ దంపులే దర్శనమిస్తున్నాయని విమర్శించారు. వీటిని కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రూప్ రాజకీయాలతో పోలీసులకు పట్టిస్తున్నారన్నారు. ఇసుక దంపులపై ఇతర పార్టీల నాయకులు పోలీసులు, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. కేవలం కాంగ్రెస్ నాయకులు చెబితేనే దాడులు చేసి పట్టుకుంటున్నారని ఆరోపించారు. మంథని నియోజకవర్గంలో ఇసుకతో పాటు అన్ని అక్రమ దందాల మాఫియా రాజ్యమేలుతున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, బత్తుల సత్యనారాయణ, సెగ్గెం రాజేశ్, కాయితి సమ్మయ్య, జంజర్ల శేఖర్ పాల్గొన్నారు.

## కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధం కావాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

రామగిరి, మే 28:పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు జేఎన్‌టీయూ కళాశాలలో పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందన్నారు. కౌంటింగ్ సమయంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. కేంద్రానికి వచ్చేవారు గుర్తింపు కార్డుతో రావాలని, స్ట్రాంగ్ రూము నుంచి కౌంటింగ్ హాలు వరకు ముందస్తుగా కంట్రోల్ యూనిట్లను హమాలీలు తీసుకొని వస్తారని చెప్పారు. ప్రతి రెండు టేబుళ్లకు ఒక హమాలీ ఉంటారని, వారికి డ్రెస్ కోడ్ ఉంటుందని వివరించారు. ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి లెక్కింపు చేపట్టాలన్నారు. మొత్తం 14 కౌంటింగ్ టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, అసిస్టెంట్, మైక్రో పరిశీలకులు ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. కంట్రోల్ యూనిట్‌లో నమోదైన ఓట్లు, ఫారం 17సీ నందు నమోదైన ఓట్లు సరి చూసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలన్నారు. ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని చెప్పారు. అనంతరం సర్వీసు ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన పది మంది ఆపరేటర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఈటీపీబీఎస్ విధానం ద్వారా సర్వీస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్, కౌంటింగ్ అధికారులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పూర్తి చేయాలి**

మే 31 నాటికి కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేసి జూన్ 3న ట్రయల్ కౌంటింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జూన్ 4న ఉదయం 8 గం.లకు పోస్టల్ బ్యాలెట్‌లతో కౌంటింగ్ ప్రారంభం అవుతుందని, 4 అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాళ్లలో 14 టేబుళ్లు ఉంటాయన్నారు. అనంతరం ఆయన స్ట్రాంగ్ రూమ్‌ల సీజ్‌లను పరిశీలించారు.

## ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెద్దపల్లి, మే28: జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జేఅరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడు తూ, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవీఎంల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, కౌంటింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన పోలైన ఈవీఎం యంత్రాలను గోడౌన్‌కు పటిష్ట భద్రత మధ్య తరలించాలని సూచించారు. సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు బీ గంగయ్య, హనుమా నాయక్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల నియంత్రణకు 'టాస్క్ ఫోర్స్'

పెద్దపల్లి, మే28: జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి దోమ ఆదిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తన తనిఖీ కోసం వ్యవసాయ, విత్తన ధ్రువీకరణ, పోలీస్ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కమిటీ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా బీజీ-3,హెచ్‌టీ పత్తి విత్తనాలు అమ్మితే సమాచారం ఇవ్వాలని కోరారు. కమిటీలోని పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాకులు ఎం శ్రీనాథ్ (7288894748), కరీంనగర్ విత్తన ధ్రువీకరణ అధికారి ఎం కిశోర్ (7288879669), మంథని ఏఎస్ఐ పీ మల్లయ్య (9440461918)లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

పెద్దపల్లిరూరల్, మే 28: రైతులకు నకిలీ విత్తనాలు, మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి అన్నారు. అప్పన్నపేటలోని విత్తనాలు, మందుల దుకాణాలను మండల వ్యవసాయశాఖ అధికారి, బసంత్‌నగర్ ఎస్ఐలతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లోని స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం గోదాముల్లోని స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడారు. రైతులకు నష్టం కల్గించే వ్యాపారులపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విత్తనాలు, మందులు సరఫరా చేసి రైతులకు వెన్నుదన్నుగా నిలువాలని సూచించారు. పెద్దకల్వలలో సోమవారం రాత్రి ఏవో కాంతాల అలివేణి ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో బసంత్‌నగర్ ఎస్ఐ శివాని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, మే 28: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని పలు ఫర్టిలైజర్ షాపులను మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. తనిఖీల్లో పట్టుపడితే షాప్ లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు దుకాణ యజమానిపై కేసులు నమోదు అవుతాయన్నారు. వెంట ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేవీలో స్వచ్ఛ పక్వాడ

జ్యోతినగర్, మే 28: ఎన్టీపీసీ యాజమాన్యం ఈ నెల 16 నుంచి చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం టౌన్‌షిప్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. విద్యాలయ ఆవరణలో చెత్తను ఊడ్చి అక్కడి నుంచి తరలించి బ్యానర్‌తో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఎన్టీపీసీ ఏజీఎం హెచ్ఆర్ బిజోయ్ కుమార్ సిక్దర్, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నారు.

## ఎల్లమ్మ బోనాల పండుగ

పెద్దపల్లిరూరల్, మే 28: రంగాపూర్‌లో సోమవారం రాత్రి ఎల్లమ్మ బోనాల పండుగను గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యేడ సతీష్‌గౌడ్, ఏగోళపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు ఏగోళపు సదయ్య గౌడ్, నాయకులు సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, సుద్దాల సతీష్‌గౌడ్, కొయ్యేడ సతీష్‌గౌడ్‌ల తోపాటు పలువురు గౌడసంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

జ్యోతినగర్, మే 28: ఎన్టీపీసీ ఎఫ్సీఐ క్రాస్‌రోడ్‌లో మంగళవారం లారీ స్క్రూటీని ఢీకొన్న ప్రమాదంలో కాంట్రాక్ట్ కార్మికుడు పురుషోత్తం తీవ్రంగా గాయపడ్డాడు. ట్రాఫిక్ సిగ్నల్ వద్ద స్క్రూటీకి లారీ తగలడంతో తలకు బలమైన గాయమై రోడ్డుపై పడిపోయాడు. వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు గైనిక్, అనుభవం గల నర్సులు (GNM/B.Sc Nursing) కావలెను. స్వయంగా సంప్రదించండి: పుల్లెల హాస్పిటల్, KNR.
NTK-317429
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

క్రీడా శిక్షణకు హాజరైన చిన్నారులతో జీఎం సూర్యనారాయణ

## క్రీడల్లో రాణించాలి

యైటింక్లయిన్‌కాలనీ, మే 28 : చిన్నారులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి అత్యున్నత స్థాయికి ఎదగాలని ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సూచించారు. సోమవారం రాత్రి వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వరంలో అబ్దుల్‌కలాం క్రీడామైదానంలో నెలరోజులుగా నిర్వహించిన వేసవి ఉచిత క్రీడా శిక్షణ ముగింపు శిబిరానికి ఆయన హాజరై మాట్లాడారు. అనుభవజ్ఞులైన శిక్షకులతో ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్ తదితర క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు క్రీడలు, ఆరోగ్యానికి తోడ్పాటే కాకుండా మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. సింగరేణిలో క్రీడాకారులను యాజమాన్యం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులకు క్రీడా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రతినిధి బీ శ్యాంసన్, డీజీఎం (ప) జీ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఎస్‌వో షరీఫ్ మహమ్మద్, క్రీడల సెక్రటరీ వేణుగోపాల్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్‌దే

మంథని, మే 28: నాడు పటేల్, పట్వారీ, దొర, బాంచెన్ అనే పరిస్థితుల నుంచి బీసీల ఆత్మగౌరవాన్ని నిల బెట్టిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుదేనని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన మంగళవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో మంది మహనీయులు త్యాగాలు చేశారని, అలాంటి మహనీయుల చరిత్రను తెలియజేయాలనే ఆలోచనతో మంథనిలో విగ్రహాలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీ, మైనార్టీలు ఇప్పటికైనా మహనీయుల గురించి చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, బత్తుల సత్యనారాయణ, కాయితీ సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, పెగడ శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లిలో..**

పెద్దపల్లి టౌన్, మే 28: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అయ్యప్పదేవాలయం చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉప్పు రాజు మాట్లాడారు. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని, చివరి వరకు ఆయన జ్ఞాపకాలు ప్రజల గుండెల్లో గుర్తుండిపోతాయన్నారు. ఇక్కడ టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి, మాజీ జడ్పీటీసీలు బాలసాని సురేశ్ గౌడ్, గోపగాని సారయ్యగౌడ్, నాయకులు బొడ్డుపల్లి రమేశ్, సయ్యద్ మస్రత్, తాళ్ళ కళ్యాణ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, కొంతం సురేశ్, శ్రీపతి ప్రభాకర్, గట్టయ్య, సాయిలు, ఆసీఫ్, ప్రదీప్, దొడ్డుపల్లి జగదీశ్, రాంమచంద్రం, అశోక్, తదిరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

పెద్దపల్లి టౌన్, మే 28: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి శివారులో మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి (అంటుకొని) గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ దగ్ధమైంది.పెద్దపల్లి అగ్నిమాపక కార్యాలయ అధికారి డీ శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చందపల్లికి చెందిన రైతు తోట పెద్దన్న పశువుల మేతకోసం పశుగ్రాసం తీసుకు రావడానికి గొడుగు రమేశ్ ట్రాక్టర్ కిరాయికి తీసుకెళ్లాడు. గడ్డి లోడుతో నిమ్మనపల్లి నుంచి చందపల్లికు వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయని తెలిపారు. రైతులు వెంటనే సమాచారం ఇచ్చే సరికే ట్రాక్టర్ పూర్తిగా కాలిపోయిందని వివరించారు. దాదాపు ట్రాక్టర్ విలువ రూ. 2లక్షలు, గడ్డి విలువ రూ. 5వేల వరకు ఉంటుందని అన్నారు. ప్రమాదం జరుగగానే వెంటనే వచ్చి మంటలను ఆర్పిన అగ్నిమాపక అధికారులను చందపల్లి వార్డు ప్రజలు, రైతులు అభినందించారు. ఇక్కడ మహేదర్‌రెడ్డి, రవీందర్, మనోహర్, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి భూ సేకరణపై ప్రత్యేక దృష్టి

పెద్దపల్లి, మే28: సింగరేణి కింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ భూ సేకరణపై మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. రామగిరి మండలంలోని సుందిళ్ల, ముస్త్యాల గ్రామాల్లో సింగరేణి పరిధి కింద గతంలో చేపట్టిన భూసేకరణపై ఎంజాయ్‌మెంట్ సర్వే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, రెవెన్యూ, సింగరేణి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణపై అవగాహన

జూలపల్లి, మే 28 : జూలపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి వడదెబ్బ నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. రైతులు, హమాలీలు ఉదయం పూట పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతను తట్టుకోడానికి ఎక్కువ మోతాదులో మంచినీరు తీసుకోవాలన్నారు. వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## ప్రమాదాల నియంత్రణపై ..

యైటింక్లయిన్‌కాలనీ, మే 28 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఓసీపీ-2 ఫేస్-2లో బొగ్గు రవాణా చేస్తున్న లారీ డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సోమవారం అవగాహన కల్పించారు. ఫేస్-2లో బొగ్గు రవాణా చేసే డ్రైవర్లను కలిశారు. లారీ నడిపేటప్పుడు మత్తు పదార్థాలు తీసుకోవద్దని సూచించారు. బొగ్గు రవాణా చేసేటప్పుడు టార్పాలిన్ తప్పనిసరిగా కప్పి రవాణా చేయాలన్నారు. అనంతరం జీఎం చాంబర్‌లో జీఎం, ఏసీపీ, టూ టౌన్ సీఐలు బొగ్గు రవాణాపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో ఓసీసీ-3 పీవో మధుసూదన్, ఫేస్-2 ఇన్‌చార్జి జీకే రెడ్డి, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్వాలిటీ మేనేజర్ వెంకటమోహన్ పాల్గొన్నారు.

## సెమ్స్ ఒలింపియాడ్‌లో స్థాయి ర్యాంకులు

రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన కృష్ణవేణి విద్యార్థులు

రామగిరి, మే 28: భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధన మేరకు విద్యార్